# సీతారామ ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలి

**: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



సేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం 15, డిసెంబర్ 2023




# ఆ ఊరిలో.... వరుస దొంగతనాలు




2 లో..

- నిరుపయోగంగా మారిన నిఘా నేత్రాలు
- లక్షల్లో ఖర్చు... ఫలితం శూన్యం
- దేవాలయాన్ని సైతం వదలని అగంతకులు
- దెబ్బతింటున్న భక్తుల మనోభావాలు
- హడలెత్తుతున్న గ్రామస్తులు

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-** సుమారు మూడు వేల తొమ్మిది వందల పైగా జనాభా ఉన్న ఆ గ్రామంలోని ప్రజలకు కంటినిండా కునుకు లేకుండా పోయింది.నెలలో ఒక్కసారి ఎక్కడో ఓచోట దొంగతనాలకు దొంగలు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఏకంగా ఒక దేవాలయంలోనే నెలలో రెండు సార్లు దొంగతనం చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చని వారు అంటున్నారు.వివరాలలోకి వెళ్తే మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో సుమారు రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఓ భారీ దొంగతనంతో ఉలిక్కిపడ గ్రామస్తులలో ధైర్యం నింపేందుకు దాతల సహకారంతో పంచాయతీ పాలకవర్గం పోలీస్ వ్యవస్థ సహకారంతో సుమారు 5 లక్షలకు పైగా వెచ్చించి గ్రామంలో 16 సీసీ కెమెరాలను 8 ప్రదేశాలలో అమర్చారు.దీంతో గ్రామంలో కొంతకాలం వరకు దొంగతనాలు అనే మాటకు ఫుల్ స్టాప్ పడిందని వారు అంటున్నారు.

## శాఖ పరమైన బాధ్యతలు స్వీకరించిన భట్టి విక్రమార్క

- మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ కి నిధులు విడుదల చేస్తూ సంతకం చేసిన డిప్యూటీ సీఎం
- అభినందనలు చెప్పిన ఎమ్మెల్యేలు,పలువురు ప్రముఖులు



2 లో..

## మట్టి తోలకాలపై ఉక్కు పాదం

**జెసిబి, రెండు టిప్పర్లు సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు**



2 లో..

## పదవీ బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాస రెడ్డి



2 లో..

# శాఖ పరమైన బాధ్యతలు స్వీకరించిన భట్టి విక్రమార్క











**సూర్య బ్యూరో/మధిర మేజర్ న్యూస్** మధిర నియోజకవర్గం నుండి ప్రాతినిధ్య వహించి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎంగా మరియు ఆర్థిక, ఇందన ప్రణాళిక మంత్రిత్వ శాఖామాత్యులుగా గురువారం ఉదయం 8:21 గంటలకు తన చాంబర్లో వేద పండితుల మంత్రోచ్ఛనాలు, ఆశీర్వచనాల మధ్య బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ట్రాన్స్కో స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ, ఆర్థిక శాఖ కార్యదర్శులు శ్రీదేవి, హరిత తదితర ఉన్నతాధికారులు. డిప్యూటీ సీఎం గారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు కల్పిస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం 374 కోట్ల రూపాయల సబ్సిడీని, ఆర్టీసీకి విడుదల చేస్తూ తొలి సంతకం మరియు రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 10 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా 298 కోట్ల రూపాయలను వైద్య ఆరోగ్య శాఖకు విడుదల చేస్తూ రెండవ సంతకం చేశారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకొరకు విద్యుత్ సబ్సిడీ 996 కోట్ల రూపాయలు విడుదల పై సంతకం చేశారు. సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్ల కొరకు 75 కోట్ల రూపాయలు వివిధ శాఖల మంజూరుకు సిఫారసు చేసిన ఫైలుపై సంతకం చేశారు. అంతకుముందు ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ మంత్రిత్వ శాఖల బాధ్యతలు స్వీకరించడానికి సచివాలయం చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులకు పూర్ణ కుంభంతో వేద పండితులు స్వాగతం పలికారు. కుటుంబ సభ్యులతో కలిసి తన చాంబర్లో ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్, సంజీవరెడ్డి, బీర్ల ఐలయ్య, రాగమయి, మల్ రెడ్డి రంగారెడ్డి, నాగరాజు, షబ్బీర్ అలీ, తదితరులతో పాటు మధిర నియోజకవర్గ కాంగ్రెస్ ప్రముఖులు అయిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రంగా హనుమంతరావు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్త మండల యువజన కాంగ్రెస్ నాయకులు తూమాటి నవీన్ రెడ్డి, దెందుకూరు సొసైటీ అధ్యక్షులు కోటా వెంకటకృష్ణ మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజ్ మున్సిపల్ కౌన్సిలర్ కోనదనికుమార్, శ్రీనిధి విద్యాసంస్థల కరస్పాండెంట్ వై. అనిల్ కుమార్నెహ్రూ తదితరులు పాల్గొన్నారు

## ఆ ఊరిలో వరుస దొంగతనాలు

ఇటీవల లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు నిద్రావస్థలోకి జారుకున్నాయి.వీటికి తోడు రాష్ట్రంలో ఎన్నికల హడావుడి మొదలవడంతో ఇదే అదునుగా భావించిన అగంతకులు మండలంలో ఓ ప్రముఖ దినపత్రికలో విధులు నిర్వహిస్తున్న జంపాల రమణ ద్విచక్రవాహనాన్ని అపహరించారు.రోజులు గడుస్తున్న,అవునన్నా,కాదన్నా అధికారులతో కొద్దో గొప్పో అధికారులతో సంబంధాలు కలిగిన ప్రముఖ దినపత్రికలో పనిచేసే విలేఖరి ద్విచక్ర వాహన చోరీ విషయంలోనే పోలీస్ వ్యవస్థ పనితీరులో ఎటువంటి పురోగతి లేకపోవడంతో దొంగలు రెచ్చిపోయి వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఆ ఘటన తర్వాత గ్రామంలో కొలువై ఉన్న స్వయంభు శ్రీ వెంకట చలపతి దేవస్థానంలో గుర్తుతెలియని అగంతకులు ప్రవేశించి హుండీ తాళం పగలగొట్టి నగదును అపహరించారని గ్రామస్తులంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న కొంతమంది గ్రామస్తులు పోలీస్ శాఖకు చరవాణి ద్వారా సమాచారం ఇవ్వగా సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోవడంతో వారం రోజులు తిరగకముందే మరొకసారి అదే దేవాలయంలో చోరీ చేశారని గ్రామస్తులు అంటున్నారు.హిందువులు పవిత్రంగా కొలిచే దేవాలయంలో వరుస దొంగతనాలు జరుగుతుంటే ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.పవిత్ర దేవాలయంలోనే కాకుండా రాసులుగా పోసి ఎండ పెట్టుకుంటున్న పంటలను,గ్రామంలోని మరో రెండు దుకాణాలలో అగంతకులు చోరీలకు పాల్పడ్డట్టు విశ్వసనీయ సమాచారం.ఇలా గ్రామంలో నెలకొకటి చొప్పున చోరీ సంఘటనలు వెలుగులోకి వస్తున్న గ్రామస్తులు మాత్రం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కకపోవడం చూస్తుంటే పోలీస్ వ్యవస్థ పై అపనమ్మకమో లేక ఫిర్యాదు ఇచ్చిన ఫలితం శూన్యము అని భావిస్తున్నారో అర్థం కావట్లేదని మేధావులు చర్చించుకుంటున్నారు. సమాచారం అందని చోరీలను కాకపోయినా కనీసం గ్రామం నుండి చోరీలకు సంబంధించి అందిన ఫిర్యాదులపైనైనా పోలీస్ శాఖ స్పందించి చర్యలు తీసుకుంటే ప్రజలలో కొంత మేరకైనా వ్యవస్థ పై నమ్మకంతో పాటు,ధైర్యాన్ని కలిగించవచ్చునని వారంటున్నారు.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను అలంకారప్రాయంగా కాకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా వాడుకలోకి తీసుకొని రావాలని అంటున్నారు.మండలంలోని కుర్నవల్లి గ్రామంలో జరుగుతున్న చోరీలపైనే అధికారులు స్పందించడం లేదా,లేక మండలం మొత్తం ఇదే పద్ధతి కొనసాగుతుందా అని అనుమానాలు కలుగుతున్నాయని రాజకీయ పెద్దలు చర్చించుకుంటున్నారు. కనీసం ఇప్పటినుంచైన సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ కొనసాగిస్తే నన్న గ్రామస్తులు ప్రశాంతంగా జీవనం కొనసాగించుకోవచ్చునని అంటున్నారు.

## పదవీ భాద్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం సూర్య బ్యూరో..**





రాష్ట్ర సమాచార, రెవిన్యూ, గృహనిర్మాణ శాఖా మంత్రిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేడు డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య భాద్యతలు స్వీకరించారు. ఈ పదవీ స్వీకార కార్యక్రమానికి మంత్రి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రిని ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, వేముల వీరేశం, ఆదినారాయణ, బాలు నాయక్, ఆది శ్రీనివాస్, యశస్వినీ రెడ్డి తోపాటు పలువురు సీనియర్ నాయకులు రేణుకా చౌదరి, రామసహాయం సురేందర్ రెడ్డి, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఆర్ అండ్ బీ కార్యదర్శి శ్రీనివాస రాజు, సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ కె. అశోక్ రెడ్డి, సమాచార శాఖ డైరెక్టర్ రాజమౌళి, అడిషనల్ డైరెక్టర్ నాగయ్య, జేడీ లు జగన్, శ్రీనివాస్, వెంకట రమణ, డీడీ లు మధు సూధన్, హాష్మి, రాజా రెడ్డి, సీఐఈ రాధా కిషన్, వివిధ శాఖల ఉన్నతాధికారులు మంత్రిని కలసి శుభాకాంక్షలు తెలిపారు.

**భువనగిరిలో స్పోర్ట్ కాంప్లెక్స్ కు 10 ఎకరాల భూమి**

భువనగిరి జిల్లా రాయగిరి లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి పది ఎకరాల భూమిని కేటాయిస్తూ తన మొదటి ఫెయిల్ పై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంతకం చేశారు. రూ. 9 .50 కోట్ల విలువ గల ఈ పదెకరాల స్థలాన్ని మల్టి పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి చేపట్టేందుకు యువజన, క్రీడల శాఖ కు కేటాయించారు.

**33 జిల్లాల డీపీఆర్ఓ లకు అధునాతన కెమెరాలు**

రాష్ట్రంలోని 33 జిల్లాల డీపిఆర్ఓ లకు అధునాతన కెమెరాలు అందచేసే సమాచార, పౌర సంబంధాల శాఖ కు చెందిన ఫైల్ పై మంత్రి పొంగులేటి సంతకం చేశారు. గృహ నిర్మాణ శాఖ కు చెందిన పలు పరిపాలనా సంబంధిత ఫైళ్లపై సంతకం చేశారు.

## మట్టి తోలకాలపై ఉక్కు పాదం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

అక్రమంగా మట్టి తోలకాలు జరుపుతున్న మట్టి మాఫియా పై రెవెన్యూ అధికారులు ఉక్కు పాదం మోపి కొరడా జులిపించారు. పెనుబల్లి మండలంలో మట్టి మాఫియా పై రెవిన్యూ అధికారులు దాడులు నిర్వహించి అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలను సీజ్ చేశారు. లింగగూడెం రెవెన్యూ పరిధిలోని చిట్యాల గుట్టలో అక్రమంగా యదేచ్చగా మట్టిని తరలిస్తున్నారన్న సమాచారంతో రెవెన్యూ అధికారులు దాడులు చేసి ఒక జెసిపి, రెండు టిప్పర్ లారీలను సీజ్ చేశారు.గత కొంత కాలంగా అడ్డు అదుపు లేకుండా పెనుబల్లి మండలంలో మట్టి మాఫియా చెలరేగి పోతుంది. సహజ సిద్ధమైన కొండలను, గుట్టలను కాసులకు కుక్కుర్తి పడి ప్రకృతి అందాలు కనుమరుగయ్యేలాగా గుట్టలను, కొండలను, నేలమట్టం చేస్తూ అక్రమ మట్టి తోలకాలు నిర్వహిస్తూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. మట్టి మాఫియా పై పలుమార్లు పలువురు పిర్యాదులు చేసిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రకృతి ప్రేమికులు, ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో మట్టి మాఫియా పై రెవిన్యూ అధికారులు దాడులు చేయటం చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై తాసిల్దార్ గంట ప్రతాప్ స్పందిస్తూ అక్రమ మైనింగ్, మట్టి తోలకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## సీతారామ ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం సూర్య బ్యూరో..**

సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్లలో సీతారామ పనుల్లో ఎలాంటి పురోగతి లేదని అసహనం వ్యక్తం చేశారు.ప్రాజెక్టుకు సంబంధించిన పనులు ఏమాత్రం ప్రణాళిక బద్ధంగా సాగలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై గురువారం జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి భట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లతో కలిసి సమీక్షలో పాల్గొన్నారు. సమీక్షలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టుల వారీగా నిధులుకేటాయించినప్పటికీ..ఎక్కడా సక్రమంగా పనులు పూర్తి కాలేదన్నారు. ప్రాజెక్టుల నిర్మాణాలకు ఇష్టానుసారంగా నిధులు కేటాయించినా పనులు మాత్రం పూర్తి చేయలేదన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు వరప్రదాయనిగా రైతులు ఆశిస్తున్న సీతారామ ప్రాజెక్టు పనులు ఆశించిన పురోగతి లేదన్నారు. ఏ పనికి ఎంత ఖర్చు అవసరం, ఏ ప్రాజెక్టుకు ఎంత నిధులు అవసరం అవుతాయన్న అంశాలపై ప్రణాళిక బద్ధంగా ప్రత్యేక ప్రణాళికతో వెళ్లకపోవడం వల్లనే సమస్యలు తలెత్తాయన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా హెడ్ వర్క్స కు ఎంత ఖర్చు, కాల్వలకు ఎంత ఖర్చు చేయాలి. భూ సేకరణకు ఎన్ని నిధులు అవసరం అవుతాయన్న అంశాలపై వెంటనే సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోనూసీతారామ పనులు త్వరితగిన పూర్తి చేసేలా కార్యాచరణ ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం జిల్లాలోని బుగ్గవాగు చెక్ డ్యాం గతంలో తాను మంత్రిగా ఉన్నమయంలో మంజూరు చేసి నిర్మించామన్నారు. తర్వాత బుగ్గవాగును ఎవరూ పట్టించుకోలేదన్నారు. నిధులు మంజూరైనా నిర్లక్ష్యం కారణంగానే రఘునాథపాలెం మండలానికి సాగునీరు ఇవ్వలేదన్నారు. వెంటనే బుగ్గవాగు పనులు పూర్తి చేసేలా రైతులకు సాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీతారామ పూర్తయిన తర్వాత బుగ్గవాగును అనుసంధానం చేస్తామని మంత్రి తుమ్మలతెలిపారు. నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో యాసంగికి సాగునీరు ఇచ్చే అంశంపై రైతులకు స్పష్టతనివ్వాలని మంత్రి సూచించారు. సాగర్లో నీటి లభ్యత ఎంత ఉంది, ఈసారి పంటల సాగుకు నీటి విడుదల లో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు అన్న అంశాలపై రైతులకు తెలియజేయాలని ఆదేశించారు.

# మిచౌంగ్ తుఫాన్ నష్టపరిహారం రైతులకు అందించాలి

## -తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా, వినతి



వైరాసూర్యమేజర్ న్యూస్ః

డిసెంబర్ మొదటి వారంలో వచ్చిన మిచౌంగ్ తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలి అని, వైరస్ సోకిన మిర్చి కి నష్టపరిహారం ఎన్నికల హామీ మేరకు ధాన్యం బోనస్ చెల్లించాలి అని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా తహసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం రైతులు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ వల్ల వరి, మిర్చి మొక్కజొన్న పంటలు,అరటి తోటలు పూర్తి గా దెబ్బతిన్నా ప్రభుత్వం సరిగా స్పందించడం లేదని అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాన బాధ్యత తో తుఫాన్ నష్టపరిహారం రైతులకు అందించాలి అని కోరారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఖరీఫ్ సీజన్ ధాన్యం కు రబీ సీజన్లో సాగర్ ఆయకట్టు పరిధిలో క్రాప్ హాలిడే ప్రభుత్వం ప్రకటిస్తున్న నేపథ్యంలో మొదటి పంటకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు, మిర్చి తోటలకు వైరస్ సోకి రైతులు లక్షల రూపాయలు పెట్టుబడి నష్టం జరిగింది అని మిర్చి, అరటి తోటలకు ఎకరాకు లక్ష రూపాయలు, వరి మొక్కజొన్న పంటల ఎకరాకు ఇరవై ఐదు వేల పరిహారం అందించాలి అని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ, వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, మండల అధ్యక్షులు మేడా శరబంధి, సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ రైతు సంఘం నాయకులు పారుపల్లి కృష్ణారావు, పైడిపల్లి సాంబశివరావు,పల్లెబోయిన కృష్ణ, కామినేని రవి, యనమద్ది రామకృష్ణ ,చిత్తారు మురళి, బాణాల శ్రీనివాసరావు, ఎస్ కె మజీద్ బీ, రహెనా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వాగ్దానాలను అమలు చేయాలి

## -షేక్ ఖాసీం (రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు)



వైరాసూర్యమేజర్ న్యూస్ః

కాంగ్రెసు పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేసే విధంగా వ్యవహరించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు షేక్ ఖాసీం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గుబ్బగుర్తి గ్రామంలో రొంటె గంగన్న అధ్యక్షతన బుధవారం రైతు కూలీ సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫానుకు పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని, దెబ్బతిన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఉప్పల చెలక, సింగరాయపాలెం, గద్దలగూడెం, గ్రామాలలో రైతుల సాగులో ఉన్న అసైన్మెంట్, జాగీర్దార్, బంజరు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, పోడు సాగు చేసుకొనే భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించి, బోర్లు వేసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పత్తిని సీసీఐ ద్వారా మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నా రు. ఈ సమావేశంలోఏకేఎంఎస్ మండల కార్యదర్శిఖాసీం ఖాన్, ఆంగోత్ భాషా, బాణోత్ కిషన్, బంటు లచ్చన్న ఇస్లావత్ కృష్ణ అరుణోదయ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఉద్యమకారునీ కుమార్తెకు ఆర్థిక చేయూత

## -మానవత్వం చాటుకుంటున్న "జాంబవవారసులం" గ్రూపు సభ్యులు



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమకారుడు, సామాజిక సేవా దృక్పథం కలిగిన మందుల ప్రభాకర్ మాదిగ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతూ చదువుకుంటున్న ఆయన పెద్ద కుమార్తె మందుల మాధురికి ఖమ్మం "జాంబవవారసులం" గ్రూప్ సభ్యులు ఆర్థిక చేయూతతో ఆదుకోవడం అభినందనీయం. గురువారం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలోని అడవిమద్దులపల్లి గ్రామంలోని ఉద్యమకారుడు మందుల ప్రభాకర్ ఇంటికి జాంబవవారసులం గ్రూపు సభ్యులు వెళ్లి హర్యానాలోని గురు గ్రామ్ లో ఎస్ జి టి కళాశాలలో అనస్తీసియా మొదటి సంవత్సరం చదువుతున్న మందుల మాధురికి 28 వేల రూపాయలను దళిత రత్న గద్దల చంద్రయ్య, మదుపల్లి బాబు చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా గద్దల చంద్రయ్య మాట్లాడుతూ.. జాంబవవారసులం గ్రూపు సభ్యులు... పేదరికంలో ఉండి ఆర్థిక ఇబ్బందులతో ఫీజులు కట్టలేని పరిస్థితిలో ఉండి చదువుకుంటున్న ఎంతో మంది విద్యార్థులకు, అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి కూడా అండగా ఉంటూ ఆర్థికసాయంతో ఆదుకుంటున్న గ్రూపు సభ్యులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పలిమల రమేష్ బాబు, కోఫూరి సుభాష్, పేరెల్లి శ్రీను, మరికంటి కన్నారావు, కేదాస్ కృష్ణ, ఆరెంపుల అంబేద్కర్, కేదాస్ కిరణ్, మందుల ఉపేందర్, యడెల్లి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం సానుభూతిపరులు "నల్లమోతు జానయ్య" మృతికి నివాళి



వైరాసూర్యమేజర్ న్యూస్ః-

వైరామండలపరిధిలోని గొల్లెనపాడ్ గ్రామం సిపిఎం సానుభూతిపరులు నల్లమోతు జానయ్య అనారోగ్యం తో గురువారం ఉదయం మరణించారు, జానయ్య పార్థివదేహం పై పూల మాలలు వేసి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, మాజీ ఎంపిపి బొంతు సమత, సొసైటి వైస్ చైర్మన్ కోణితన కోటేశ్వరరావు, ఎంపిటిసి కిలారు లక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు నల్లమోతు జానయ్య కుటుంబం ఎప్పుడూ మద్దతు గా నిలిచింది అన్నారు, కుమారుడు రాజబాబు సిపిఎం సభ్యులు గా కొనసాగుతున్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి వర్గ సభ్యులు కిలారు శ్రీనివాసరావు, నల్లమోతు వెంకటనా రాయణ, అమరనేని అప్పారావు,ఆళ్ల శ్రీనివాస్, వెంపటి రాజా, చంద్ర ప్రసాద్,కొణితన ధర్మారావు, అమరనేని సాంబశివరావు తదితరులు నివాళులు అర్పించారు.

# ప్రభుత్వ వాగ్దానాలను అమలు చేయాలి..ఖాసీం



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...

కాంగ్రెసు పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు షేక్ ఖాసీం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.మండల పరిధిలోని గుబ్బగుర్తి గ్రామంలో రొంటె గంగన్న అధ్యక్షతన బుధవారం రైతు కూలీ సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఖాసీం మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాను వల్ల పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని,దెబ్బతిన్న ధాన్యాన్ని కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు.ప్రభుత్వాన్ని మార్పు కోరిన ప్రజలకు ఉప్పల చెలక, సింగరాయపాలెం, గద్దలగూడెం, గ్రామాలలో రైతుల సాగులో ఉన్న అసైన్మెంట్,జాగీర్దార్, బంజరు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని,పోడుసాగు చేసుకొనే భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించి,బోర్లు వేసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పత్తిని సీసీఐ ద్వారా మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నా రు. ఈ సమావేశంలోఏకేఎంఎస్ మండల కార్యదర్శిఖాసీం ఖాన్, ఆంగోత్ భాషా, బాణోత్ కిషన్, బంటు లచ్చన్న ఇస్లావత్ కృష్ణ అరుణోదయ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో పాస్టర్స్ అసోషియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



సూర్య వైరా టౌన్(డిసెంబర్14):-

వైరా పాస్టర్స్,ఇవాంజెలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలో గల షారోన్ మినిస్ట్రీ ప్రార్థనా మందిరంలో అసోసియేషన్ సభ్యుల చేతుల మీదుగా 2024 నూతన సంవత్సర క్యాలెండర్ డైరీలు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు బి స్టీవెన్సన్ సభ్యులందరికీ కమిటీ తరుపున క్రిస్మస్,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రిస్మస్ కేక్ కటింగ్ చేశారు.సభ్యులందరికీ బ్యాగ్స్ అందించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు స్టీవెన్సన్, పి సురేష్,ఉపాధ్యక్షులు మోదుగు వినోద్ కుమార్, జాయింట్ సెక్రెటరీ యెషయా, ట్రెజరర్ రూఫస్ బాబు, గౌరవాధ్యక్షులు బ్రదర్ చిలకా కోటయ్య,ఎం.యెహోషువ, కొర్నేలి,యేహెజ్కెలు, విజయా రాజు,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పొగులేటికి అభినందనలు తెలిపిన.. తుమ్మల



సూర్య మేజర్ న్యూస్

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి గా సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అభినందించారు..సచివాలయంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలోకి మొదటిసారిగా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రెడ్డిని అయన చాంబార్ కి వెళ్ళి శాలువా కప్పి అభినందనలు తెలిపిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు, తుమ్మల వెంట ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, కూనంనేని, జారే ఆదినారాయణ,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, నల్లమల్ల వేబకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# పదవీ బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## -కార్యక్రమానికి హాజరైన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు, దేవి శెట్టి రంగారావు తదితరులు





మధిర :సూర్య (మేజర్ న్యూస్) రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవీ స్వీకార కార్యక్రమానికి మంత్రి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు కెవిఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కోటా రాంబాబు, ప్రముఖ వ్యాపారవేత్త దేవిశెట్టి రంగారావు కటికల సీతరమీరెడ్డి తదితరులు మంత్రిని కలసి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంత్రిభువనగిరి జిల్లా రాయగిరి లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి పది ఎకరాల భూమిని కేటాయిస్తూ తన మొదటి ఫెయిల్ పై మంత్రి సంతకం చేశారు. రూ. 9.50 కోట్ల విలువ గల ఈ పదెకరాల స్థలాన్ని మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి చేపట్టేందుకు యువజన, క్రీడల శాఖకు కేటాయించారు. అదేవిధంగా రాష్ట్రంలోని 33 జిల్లాల డీపీఆర్ఓ లకు అధునాతన కెమెరాలు అందచేసే సమాచార, పౌర సంబంధాల శాఖ కు చెందిన ఫైల్ పై మంత్రి పొంగులేటి సంతకం చేశారు. గృహ నిర్మాణ శాఖకు చెందిన పలు పరిపాలనా సంబంధిత ఫైళ్ల పై సంతకం చేశారు.

# చెరువు నీటి పై ఎందుకింత నిర్లక్ష్యం....!

## -నీరు వృధాగా పోతున్న పట్టించుకోని వైనం
## -చేపల వేట కోసమేనని రైతులు ఆరోపణలు
## -అధికారుల తీరు పై మండిపడుతున్న రైతాంగం





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం లోని చెరువుమాధారం చెరువు నీటి వృధా పై అధికారుల తీరు పై రైతులు మండిపడుతున్నారు. చేపల వేట కోసమే నీటిని వదులుతున్నారని రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెగ్యూలేటర్ మరమ్మతుల వలన లీక్ అవుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు పేర్కొన్నారు. మొత్తం మీద చెరువు మాత్రం కొద్ది రోజులలోనే అడుగంటే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం జిల్లా.నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం చెరువు నుంచి ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా కు వెళ్లే దేవినేని వెంకటరమణ కెనాల్ కు భారీ ఎత్తున తరలిపోతుంది. ఇది నిజంగా లీక్ లా,లేక చేపల వేట కోసం నీటిని వదులతున్నారా అనే విషయం పై ఆయా గ్రామాల ప్రజల మద్యమాటల యుద్ధం నడుస్తుంది. అధికారులు తీరు వలన తొందర్లోనే గ్రామాలకు తాగునీటి ఇబ్బందులు తీవ్రస్థాయిలో ఉంటాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రెగ్యులేటర్ తో పాటు తూముల నుంచి పెద్ద మొత్తంలో నీరు వృధాగా పోతుంది. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినవస్తున్నాయి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించకుంటే చెరువులో నీరును చూడటం కష్టమే.ఇప్పటికైనా స్పందించాలని పలువురు రైతులు కోరుతున్నారు. లిల్లీ వలన నీరు పోతుంది మన్మధరావు డి ఈ ఈ ఇరిగేషన్ నేలకొండపల్లి, చిరు మాదారం చెరువు రెగ్యులేటర్ పరమతల వలన నీరు లీక్ అవుతుంది. తూముల కింద రైతుల ఆయకట్టు సాగులో ఉన్నందున రైతులు తీసి ఉండవచ్చు అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నీటిని వృధాగా పోనీయం, రెగ్యులేటర్ స్థానంలో కొత్తగా నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు.

# మంగాపురంతండా పంచాయతీలో డీఎల్పీవో విచారణ

## -వివిధ అవినీతి ఆరోపణలు పై గ్రామస్తుల ఫిర్యాదు
## -క్షేత్ర స్థాయిలో విచారణ....రికార్డుల స్వాధీనం



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం లోని మంగాపురంతండా పంచాయతీ పై వచ్చిన వివిధ అవినీతి ఆరోపణలు పై గురువారం ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి (డీఎల్పీవో) కె.పుల్లారావు విచారణ చేపట్టారు. గ్రామస్తుల ఫిర్యాదు నేపథ్యంలో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదుదారులను, పాలకవర్గం ను విడి, విడిగా విచారించారు.వారి వద్ద నున్న ఆధారాలను అడిగి తెలుసుకున్నారు. ఇరువర్గాల నుంచి రిపోర్టు ను స్వీకరించారు. పంచాయతీలో ప్రధానంగా రహదారి కి తీర్మానం చేసిన చోట కాకుండా ఇష్టానుసారంగా వేశారని, డ్రైయినేజీ నిర్మాణం చేపటకుండా బిల్లులు డ్రా చేశారని,వేసిన రహదారి కే మరో మారు బిల్లులు పెట్టారని వివిధ ఆరోపణలు చేస్తూ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టారు. కాగా పంచాయతీకి సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డివిజనల్ పంచాయతీ అధికారి పుల్లారావు మాట్లాడుతూ జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు విచారణ ప్రారంభించినట్లు తెలిపారు. ఇరు వర్గాల వారు నుంచి వివరాలు సేకరించినట్లు తెలిపారు. నివేదికను డిపిఓ కు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ, సర్పంచ్ భూక్య సుధాకర్, పంచాయతి కార్యదర్శి గోపమ్మ, గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో మహిళా సాధికారత సదస్సు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

పెనుబల్లి మండలం టేకులపల్లి ఆదర్శ పాఠశాలలో మహిళా సాధికారత సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత క్లబ్ ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి రూరల్ సీఐ సిహెచ్ అనూక్ హాజరయ్యి మహిళా సాధికారత ను వివరించారు. బాలికలు ఎదుర్కొనే సమస్యలు ఏ విధంగా ఎదుర్కోవాలో చట్టపరమైన రక్షణ చర్యలను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే నాగరాజు, కిషోర్, నరసింహారావు, రఘునందన్ రెడ్డి, దుర్గ భవాని, నవీన, ప్రియ సుధా, సత్య కుమారి, రెహమాన్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగ రంగ వైభవంగా శ్రీ నవదుర్గ మారెమ్మ తల్లి గుడిలో హొమగుండ మహొత్సవం





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక ఆర్ అండ్ ఆర్ కాలనీలోని శ్రీ నవదుర్గ మారెమ్మ తల్లి దేవాలయంలో బుధవారం రాత్రి అయ్యప్ప స్వాములు, హనుమాన్ భక్తులు సంయుక్తంగా నిర్వహించిన హొమ గుండ మహొత్సవ కార్యక్రమం విజయవంతమైంది. ఆలయ నిర్వాహకులైన రామ్ లాల్ పాసి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా హొమగుండ మహొత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఈ ఏడు కూడా కార్యక్రమం నిర్వహించిన అనంతరం స్వాములకు అల్పాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చిన వేలాది అశేష భక్తులకు ఆలయ నిర్వాహకులు అల్పాహారాన్ని అందించారు. శ్రీనవదుర్గ మారమ్మ తల్లి ఆలయం ఎదురుగా ఏర్పాటుచేసిన హొమగుండంలో అయ్యప్ప స్వాములు, హనుమాన్ భక్తులు నామస్మరణ తపిస్తూ హొమగుండంలో నడిచి వెళ్లారు. ఈ కార్యక్రమంలో విజయవంతం కోసం నిర్వాహక బృందం ఇల్లందు పట్టణంలో పెద్ద ఎత్తున ప్రచారం చేయగా అధిక సంఖ్యలో భక్తులు హాజరై హొమగుండ మహొత్సవాన్ని తిలకించారు. అదే విధంగా చలిని సైతం లెక్కచేయకుండా మహిళలు, పిల్లలు హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలను తీసుకున్నారు.

**–భక్తుల కోరికలను తీర్చే తల్లి నవదుర్గ మారమ్మ తల్లి**

గత కొన్ని సంవత్సరాలుగా ఆర్ అండ్ ఆర్ కాలనీలో కొలువై ఉన్న శ్రీ నవదుర్గ మారమ్మ తల్లి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య దినదినం పెరుగుతు వస్తున్నది. ఎందుకంటే భక్తులకోరిన కోరికలను ఆ తల్లి నెరవేరుస్తుందన్న నమ్మకం కుదరడంతో ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సువిశాలమైన వాతావరణంలో కులువై ఉన్న ఆ తల్లి తమ పిల్లాపాపలను, బస్తీ ప్రజలను చల్లగా చూస్తున్నదని భక్తజనులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ రాబోవు కాలంలో ఈ ఆలయం భక్తజనులతో కిట కిటలాడే శుభ సూచకాలు కనిపిస్తున్నాయి.

# ధాన్యం కొనుగోళ్ళు ప్రక్రియను వేగవంతం చేయాలి

**–అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు**

కొత్తగూడెం, సూర్య(మేజర్న్యూస్) – ధాన్యం కొనుగోళ్ళు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు తెలిపారు. గురువారం ముల్కలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, చుంచుపల్లి మండలాల్లో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలనుతనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు160 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని ఎలాంటి జాప్యం లేకుండా కొనుగోలు చేయడంతో పాటు ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ ఆన్లైన్ చేయాలని



చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు.



కొనుగోలు చేసిన ధాన్యం కేటాయించిన బియ్యపు మిల్లులకు పంపాలని చెప్పారు. దిగుమతిలో జాప్యం లేకుండా వెంటనే చేయుటకు అవసరమైన హమాలీలను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. గన్ని సంచులు పరిశీలించి రైతులకు అందచేసిన వివరాలను రిజిస్టర్లో నమోదులు చేయాలని చెప్పారు. రైతులు నాణ్యత పాటించాలని చెప్పారు.

# ఎమ్మెల్యే జారేను కలిసిన సిపిఐ జిల్లా నాయకులు యార్లగడ్డ





**దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్)** – ఇటీవల సిపిఐ పార్టీ మద్దతుతో అశ్వరావుపేట నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జారే ఆదినారాయణ అఖండ విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బుధవారం సిపిఐ పార్టీ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు ఎమ్మెల్యే జారే నివాసానికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గూడులేని నిరుపేదలకు నివాసాలు ఏర్పాటు చేశామని అట్టి నివాసాలకు విద్యుత్ సరఫరా లేక నివాసితులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే నివాసితులకు విద్యుత్ సరఫరా ఏర్పాటు చేసి, త్రాగునీరు కోసం నల్లాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ క్రమంలోనే ఇటీవల తుఫాను కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా సహాయం అందేలా చొరవ చూపాలని, తడిసిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు ప్రభుత్వమే కొనేలా కృషి చేయాలన్నారు. దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలోని నెమలి పేట గ్రామంలో 100 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని ఇటీవల సంబంధించిన తుఫాను కారణంగా ఉధృతంగా వరద ప్రవహించి గ్రామంలో ఉన్న నివాసాలలోకి వెళ్లి నివాసాలు పూర్తిగా దెబ్బతిన్నాయని వర్షాలు కురిసినప్పుడు వరద ప్రభావం వల్ల గ్రామం పూర్తిగా నీట మునుగుతుందని నీరు గ్రామంలోకి వెళ్లకుండా బ్రిడ్జిని వెడల్పు చేసే చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే జారేకు వివరించారు. ఈ సమస్యలకు స్పందించిన ఎమ్మెల్యే జారే త్వరలోనే సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కర రావు తో పాటు సహాయ కార్యదర్శి సుంకుపాకు ధర్మ, తంగెళ్ళమూడి శివకృష్ణ, శ్రీమన్నారాయణ, బెజవాడ రాము, శ్రీమన్నారాయణ తదితరులున్నారు.

# సెక్రటేరియట్లో మంత్రి బాధ్యతలు చేపట్టిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**–శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, ప్రభుత్వ శాఖలలో అత్యంత ప్రాధాన్యత గలిగిన శాఖలు రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రివర్యులుగా సెక్రటేరియట్లో జరిగిన కార్యక్రమంలో వేద పండితుల ఆశీర్వచనం అనంతరం రాష్ట్ర మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. కొత్తగూడెం నియోజకవర్గం నుండి పొంగులేటి అభిమానులు భారీ సంఖ్యలో బయలుదేరి మంత్రి బాధితుల స్వీకరించిన బొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో నెలకొన్న అనేక సమస్యలను తొందరగా పరిష్కారం చూపించాలని, ప్రజలు పడుతున్న అనేక ఇబ్బందులకు పరిష్కార మార్గం చూపించాలని, తొమ్మిదిన్నర సంవత్సరలుగా ధరణితో పాట్లుపడుతున్న రైతన్నలకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, డాక్టర్.శంకర్ నాయక్,పెద్దన్న సత్యనారాయణరెడ్డి,చీకటి కార్తీక్ అంతోటి పౌల్, తదితరులు ఉన్నారు.

# నేషనల్ కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందించిన కలెక్టర్



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – నేషనల్ సెలెక్ట్ అయిన కరాటే విద్యార్థిని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అభినందించారు.అండర్17 స్కూల్ గేమ్స్ నేషనల్ కి కొత్తగూడెం కి చెందిన డి.సాయి వరుణ్ ఢిల్లీలో జరిగే అండర్-19 స్కూల్ గేమ్స్ లో పాల్గొంటున్నారు. కరాటే కోచ్ ఇంద్ర శ్రీధర్ వద్దగత నాలుగు సంవత్సరాలు నుంచి శిక్షణ పొందుతున్నవీరిని జిల్లా స్కూల్ గర్ల్స్ సెక్రెటరీ, అదనపు కలెక్టర్ , జిల్లా యువజన, స్పోర్ట్స్ అధికారులు భద్రాద్రి జిల్లాకి మంచి మెడల్ నేషనల్ తీసుకురావాలి అని అభినందించారు.

# నూతన చాంబర్లోకి మంత్రి పొంగులేటి

**–శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు నాగాసీతారాములు**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సచివాలయంలో తనకు కేటాయించిన కొత్త చాంబర్లోకి పదవిభాధ్యతలు స్వీకరించారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఉపాధ్యాక్షులు ఎండి కరీం పాషా,యువజన కాంగ్రెస్ నాయకులు సైదుబాబు,సత్తార్,బొల్లం.ఉదయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

**-పాస్టర్లకు రూ 3 లక్షలు విలువ గల నూతన వస్త్రాలు, ఆర్థిక సాయం అందజేత**
**- క్రీస్తు చూపిన ప్రేమ అందరికీ పంచాలి**
**- మోజెస్ ములక**



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)-**

హైదరాబాదుకు చెందిన షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సారపాకలోగల సి.ఎఫ్.సి. ప్రార్ధనా మందిరంలో గురువారం గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు భక్తి ప్రవక్తలతో నిర్వహించారు. షిలో హు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ములక ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బూర్గంపాడు, భద్రాచలం ఆంధ్రాలోని ఏలూరు జిల్లా కుకునూరు, వేలేరు పాడు, అల్లూరు సీతారామరాజు జిల్లా ఎటపాక, వి.ఆర్.పురం, కూనవరం, రంపచోడవరం, మారే డుమిల్లి మండలాలకు చెందిన 200 మంది పాస్టర్లకు క్రిస్మస్ పండుగ సందర్భంగా రూ3 లక్షల విలువ గలిగిన నూతన వస్త్రాలు, ఆర్థిక సాయం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రార్థన కూడికల్లో షిలోహు మిషనరీ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ ములక మాట్లా డుతూ క్రీస్తు చూపిన ప్రేమను ప్రజలందరికీ పంచాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక గీతాలను ఆలపించారు. ప్రత్యేక ప్రార్ధనలను చేశారు. అదేవిధంగా షిలోహు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు మోజెస్ ములక తల్లి పుష్పమ్మ 85వ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక కేకును కట్ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ ప్రార్ధన సమావేశానికి స్థానిక సంఘ కాపరి పాస్టర్ డి. పెద్దారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్ర మంలో షిలోహు మినిస్ట్రీస్ బృందం పాస్టర్ సైమన్, పాస్టర్ టి. జాషువా, బ్రదర్ స్టీవ్ ఏలి యట్ ములక, బ్రదర్ రాజీవ్ రత్నాకర్ ,షాలేమ్ రాజ్, జాన్ బాబు, మండలాల కో-ఆర్డినేటర్లు డి. పెద్దారావు, యాకోబు, టి.ఎమ్. కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కౌన్సిలర్ల పై దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం



**-అభూత కల్పనలు ప్రచారాలు నమ్మొద్దు**
**- చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్లు**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - సిపిఐ నుండి వచ్చిన కౌన్సిలర్లు తిరిగి పార్టీ మారుతున్నారని జంపు జిలానీలు అంటూ కొన్ని పత్రికల్లో తప్పుడు వార్తలు రాయటానికి ఖండిస్తున్నట్లు మునిసిపాలిటీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్లు పేర్కొన్నారు. గురువారం టిఆర్ఎస్ కౌన్సిలర్లు, ముఖ్యనాయకులు సమావేశం తెలంగాణ భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ సిద్ధాంతాలు, ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం సాగిస్తున్న కార్యక్రమాలు నచ్చి పార్టీలో చేరిన వారు తిరిగి సిపిఐ లో చేరుతున్నారని కొంతమంది పనిగట్టుకుని తప్పుడు వార్తలు ప్రచారాలు చేస్తున్నారని దీని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో భాగంగా ప్రతి మనిషికి స్వేచ్ఛ ఉంటుందని దాన్ని హరించే హక్కు ఎవరికీ ఉండదని వారు గుర్తు చేశారు. అనేక పార్టీలకు చెందిన వారు అనేకమంది నాయకులు అనేక కారణాల వలన వారికి నచ్చిన పార్టీల్లోకి చేరటం ఆ పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేయటం ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని వారు స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారాలు మానుకోవాలని వారు ఇతవు పలికారు. కానీ కొంతమంది పనిగట్టుకుని కావాలని కక్షపూర్వకంగా కౌన్సిలర్లపై తప్పుడు వార్తలు తప్పుడు ఆరోపణలు, ప్రచారాలు చేయటం మంచి పద్ధతి కాదన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు, చేస్తే తప్పుడు ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారంగా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టిఆర్ఎస్ కౌన్సిలర్లు నాయకులు అందరం ఐక్యంగా ఉన్నామని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, ఓడిన గెలిచిన ప్రజల సంక్షేమం కోసం కొత్తగూడెం అభివృద్ధి కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు కే. ధర్మరాజు, వై. శ్రీనివాస్ రెడ్డి, అంబుల వేణు, భోజన విజయ్ కుమార్, పి. సత్యనారాయణ చారి, మాచర్ల రాజకుమారి, కె. పరమేష్ యాదవ్, వేముల ప్రసాద్ బాబు, బి.ఆర్.ఎస్ నాయకులు ఎం ఏ రజాక్, మోరే రమేష్, ఎండి. యూసుఫ్, మాచర్ల శ్రీనివాస్, బ్యాండ్ దుర్గా, పిడుగు శ్రీనివాస్, కూరపాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల అటవీ ప్రాంతంలో వైద్య శిబిరం

చర్ల, సూర్య (మేజర్న్యూస్) - మండలపరిధిలోని సత్యనారాయణ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న చెన్నాపురం గ్రామంలో డా. దివ్యనయన అధ్వర్యంలో ఇంటిఇంటి సర్వే, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్యనయన మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతంలో గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుందని , గిరిజనుల చెంతకే మెరుగైన వైద్య సేవలను అందిస్తోందన్నారు. పిహెచ్సీకి వస్తున్న గిరిజన ప్రాంతంలోని రోగులకు మెరుగైన వైద్య సేవ అందించడమే లక్ష్యంగా సిబ్బంది ఉన్నారన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 6 జ్వరం కేసులు నమోదయ్యాయని, 45 సాధారణ వ్యాధులకు చికిత్స చేయడం జరిగినదిని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో డిపిఎంఓ సత్య నారాయణ, హెచ్ఈఓ బాబురావు, హెల్త్ అసిస్టెంట్లు సుబ్బారావు, వేణు, వరప్రసాద్, రాజేశ్వరి, కవిత, ఆశాదేవి, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపిన డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) - రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం హైదరాబాద్లోని రాష్ట్ర సచివాలయం ఛాంబర్లో పదవి భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనని కలిసి డిసిఎంఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, బాలినేని నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## పొంగులేటికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే పాయం



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) - రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సచివాలయంలో తనకు కేటాయించిన కొత్త చాంబర్లోకి పదవిభాధ్యతలు స్వీకరించారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు.

## ఐఎన్టియుసిలో బిఆర్ఎస్ కార్మిక నాయకుల చేరిక



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - ఇల్లందు సింగరేణి ఏరియా ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు లింగాల జగన్నాథం ఆధ్వర్యంలో శనివారం కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో పనిచేస్తున్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సీనియర్ నాయకులు, ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి కళ్లెం కోటిరెడ్డి తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘానికి రాజీనామా చేసి ఐఎన్టియుసిలో చేరారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం బ్రాంచ్ కార్యదర్శి కళ్లెం కోటిరెడ్డి తొ పాటు ఐదుగురు హెడ్ ఓవర్ మెన్లు నలుగురు జూనియర్ అసిస్టెంట్లు, వివిధ కేటగిరి కి చెందిన మొత్తం 12 మంది ఐఎన్టియుసిలో చేరారు. వారికి ఐఎన్టీయూసీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఎండి అన్వర్, ఎస్.కె. మహమూద్, ప్రేమ్కుమార్, జే వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,నాగేశ్వరరావు, కొండేటి చిన్న తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి - న్యూ డెమోక్రసీ

అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్న్యూస్) - మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని న్యూ డెమోక్రసీ పార్టీ కొత్తగూడెం డివిజనల్ కార్యదర్శి షేక్ ఉమర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలలోని పలు గ్రామాల్లో న్యూ డెమోక్రసీ పార్టీ బృందం పర్యటించి తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా డివిజనల్ కార్యదర్శి మాట్లాడుతూ చిన్న సన్న కారు రైతులు ఆరుగాలం అప్పులు చేసి పెట్టుబడి పెట్టి కష్టపడి పంటలను పండిస్తే అకాల వర్షాలతో వరి మిర్చి పత్తి పంటలు నష్టపోయి రైతులు ఇబ్బందులకు గురయ్యారని వరి పంటకు ఎకరాకు 25 వేల రూ, పత్తి పంటకి ఎకరాకి 50, వేల రూ, మిర్చి పంటకు రూ 1లక్ష నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సవలం విశ్వనాథం , కుంద్రు ధర్మరాజు, రామారావు, సందీప్, రాజులు, కృష్ణయ్య, బుచ్చిబాబు, తిరుపతమ్మ, లక్ష్మి, భద్రమ్మ, మంగమ్మ, ముత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# అంబరాన్ని అంటిన నవభారత్ క్రీడా సంబరం










పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – పాల్వంచ పట్టణ పరిధిలోని నవభారత్ పబ్లిక్ పాఠశాల 44వ వార్షిక క్రీడా దినోత్సవ సంబరాలు గురువారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్. ప్రియాంక అల విశిష్ట అతిథిగా, ఈ.నరేష్ (ఖో.ఖో కోచ్ ఇండియన్ రైల్వే టీం), నవ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్. యల్.వి.శరత్ బాబు, డి.జి.ఎం (హెచ్.ఆర్) నవలిమిటెడ్ యం.శంకరయ్య హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎం.వి.శ్రీనివాస్‌రెడ్డి స్వాగతోపన్యాసం చేశారు. అనంతరం అతిథులు పాఠశాల విద్యార్థులు నిర్వహించిన మార్చిఫాస్ట్ కవాతుని తిలకించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ విద్యా సంవత్సరం క్రీడాజ్యోతిని వెలిగించే గౌరవాన్ని సి.బి.ఎస్.ఈ క్లస్టర్ లెవెల్ అథ్లెటిక్స్ సిల్వర్ మెడలిస్ట్ బి.కీర్తిశ్రీరాథోడ్ దక్కించుకున్నది. అనంతరం విద్యార్థులకు అథ్లెటిక్స్ ట్రాక్ పై 15 క్రీడా అంశాల్లో పోటీలను క్రీడా శిక్షకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ చిన్నారులు ప్రదర్శించిన టోక్యో ఒలంపిక్ 2020 క్రీడా నృత్యము, విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ఆకృతులు గల పిరమిడ్లు, వ్యాయామం వల్ల శరీరధారుడ్యం పెంపొందించుకోవచ్చునని తెలిపే నృత్యం, ప్రపంచ శాంతిని ప్రబోధించే నృత్యము ప్రదర్శకులను ఆలోచింపచేశాయి. పాఠశాల వ్యాయామశిక్షకులు శ్రీమతి ఎన్. లక్ష్మివార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం విజేతలకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు విద్యార్థులు భవిష్యత్తులో అవధులు లేని అందమైన సమాజానికి దోహదపడే ఆయుధాలు అని, క్రమశిక్షణ, వినయ విధేయతలు, విద్యార్థుల ఉన్నత దశకు దోహదపడతాయని ఆ రీతిగా విద్యార్థులను తయారు చేస్తున్న నవభారత్ యాజమాన్యాన్ని కొనియాడారు. ఆటలు విద్యార్థుల మానసికోల్లాసానికి, సామాజిక విలువలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవటానికి ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమన్వయంతో నవభారత నిర్మాణానికి విద్యార్థులు తయారు అవ్వాలని విద్యార్థులను ప్రోత్సహించారు. తదనంతరం పాఠశాల జెండాను అవనతం చేసి కార్యక్రమాన్ని ముగించారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం వారిని కరతాళ ధ్వనులతో అతిథులను సాగనంపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల వైస్. ప్రిన్సిపల్ ఎ.శ్రీదేవి సమన్వయకర్తగా వ్యవహరించారు.

# కార్మిక పక్షాన ప్రశ్నించే గొంతుక టిబిజికెయస్‌ను గెలిపించండి



**– ఏరియా టిబిజికెయస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వూకంటి ప్రభాకరరావు**

మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) – జాతీయ కార్మిక సంఘాలు చంద్ర బాబు నాయుడు దగ్గర తాకట్టు పెట్టిన వారసత్వ ఉద్యోగాలను కెసీఆర్ అనేక మంది న్యాయనిపుణులు సంప్రదించి కారుణ్య నియామకాలు పేరిట సాధించి సింగరేణి కార్మిక వర్గానికి అందించడం జరిగిందని అయన చలువ వల్లనే నేడు సింగరేణి నందు యువరక్తం కనపడుతుందని ఆ ఘనత టిబిజికెయస్‌కే దక్కుతుందని బ్రాంచి ఉపాధ్యక్షులు వూకంటి ప్రభాకర రావు తెలిపారు. గురువారం కెసిహెచ్‌పిలో జరిగిన గెట్ మీటింగ్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 125 పైగా మెడికల్ బోర్డులు నిర్వహించి ఏరియాలో 400 పైగా కారుణ్య నియామకాలు అందించటం జరిగిందని తెలిపారు.. 44 మందికి పైగా ఉద్యోగాలకు బదులుగా రూ. 25 లక్షలు అందించడం జరిగిందని, కోల్ ఇండియాలో ఈ విధానం లేదని టిబిజికెయస్ కృషి ఫలితంగానే ఈ విధానం సింగరేణిలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మణుగూరు ఏరియా నందు కోట్ల రూపాయలతో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ప్రతి కార్మికుడికి కండ్ల ముందే టిబిజికెయస్ చేసిన అభివృద్ధి కనపడుతుందని రానున్న ఎన్నికలలో టిబిజికెయస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.. ఎక్స్ టర్నల్ ద్వార 4000 మంది కి పోస్ట్ లు ఇప్పించిన ఘనత టి బి జి కె యస్ దే అన్నారు.తెలంగాణ ఇంక్రిమెంట్, కార్మిక్ పిల్లలు ఉన్నత విద్య ఐ ఐ టీ లాంటి కోర్సులు చదివితే వారికి ఫీజ్ రియంబర్స్ మెంట్, సంక్రాంతి క్రిస్మస్ రంజాన్ పండుగ లకు ఆప్షనల్ హాలీడే, మహిళలతో పాటు వికలాంగులకు కూడా కారుణ్య నియామకాలు అందించిన చరిత్ర టిబిజికెయస్‌దేనన్నారు. 9 సంవత్సర కాలంలో 64 పైగా డిమాండ్స్ సాధించి చరిత్ర సృష్టించడం జరిగిందని గతంలో ఉన్న కార్మిక సంఘాలు సాధించడం కంటే పోగొట్టడమే నేర్చుకున్నాయని అలాంటి సంఘాలు టిబిజికెయస్‌పై విషపు ప్రచారం చేస్తు కార్మికులను అయోమయనికి గురి చేస్తున్నాయని చేసిన అభివృద్ధి, సాధించిన హక్కులు మీ కల్ల ముందే ఉన్నాయని ప్రతి కార్మికుడు టిబిజికెయస్ కు అండగా నిలిచి బ్యాలెట్ పై ఉన్న పదవ నెంబర్ బాణం గుర్తుపై ఓటువేసి విజయం అందించడం ద్వార పెర్క్స్‌పై ఆలవెన్స్, సింగరేణి కార్మికులకు విధించే ఇన్‌కంటాక్స్‌ను తిరిగి చెల్లించే విధంగా కృషి చేస్తామని వీటితో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు,హక్కులు సాధించడానికి టి బి జి కె యస్ కృషి చేస్తు కార్మిక పక్షాన పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవుఫ్, వీర భద్రయ్య, వెంకటేశ్వరరెడ్డి, కాపా శివాజి, డి.వి, రాజబాబు, రాజన్, బాలాజీ, రామారావు, ప్రవీణ్, పీక శంకర్, అజిత్, ముత్యం, అదిశంకర్, టిబిజికెయస్ శ్రేణులు, అభిమానులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సన్మార్గంలో నడిచేందుకు యేసు బోధనలు దోహదపడతాయి





**సెమి క్రిస్మస్ వేడుకల్లో జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా.**

పాల్వంచ రూరల్, సూర్య (మేజర్‌న్యూస్) – సన్మార్గంలో నడిచేందుకు యేసు బోధనలు దోహదపడతాయినీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే .సాబీర్‌పాషా అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని సూరారం గ్రామంలో జీవజల సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేకను కట్ చేసి క్రైస్తవ బోధకులకు, సోదరీ, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షమాగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవన గమనం నేటికీ అందరికి అచ్చునిరయాణమన్నారు. దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని ఆయన పేర్కొన్నారు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారన్నారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారని ఆయన అన్నారు. పండగలు, వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. అనంతరం సూరారం చర్చ్ పాస్టర్ మోషి ఆధ్వర్యంలో నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఎండీ పాషా, లింగేశ్వర్, సైదులు, కాంగ్రెస్ నాయకులు వెంకన్న, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వేముల భారతి

అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా తీర్మానం పొంది ఎన్నికైన నూతన స్పీకర్‌ను అశ్వారావుపేట –1 ఎంపిటిసి వేముల భారతి ప్రతాప్ గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. హైదరాబాద్‌లో నూతన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలుసుకున్న భారతి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఒక సాధారణ ఎంపిటిసిగా తమ రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి ఈరోజు స్పీకర్ స్థాయికి ఎదగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.



# ప్రజా సమస్యలు పరిష్కార దిశగా ఎమ్మెల్యే జారే అడుగులు..

**– ప్రధాన సమస్యలపై నజర్...**



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – అశ్వరావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికలలో పోటీచేసి తన సమీప ప్రత్యర్థి మెచ్చా నాగేశ్వరరావుపై 28 వేల ఓట్ల మెజారిటీతో అఖండ విజయం సాధించి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నియోజకవర్గంలో తిష్టవేసిన పలు ప్రజా సమస్యలపై దృష్టి సారించి పలు శాఖల అధికారులతో సమావేశమై సమస్యల పరిష్కార దిశగా ప్రతిఒక్కరూ పనిచేయాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. ప్రజల నుండి ఎటువంటి సమస్యలు తనదృష్టికి వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరించి ప్రజలకు మేలు చేసే దిశలో పయనించాలని ఆ శాఖల అధికారులకు తెలియజేస్తున్నారు. మండలంలో ఇటీవల సంభవించిన తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులకు అన్ని విధాల సహకారం అందేలా తాను కృషి చేస్తానని నష్టపోయిన రైతుల సమాచారాన్ని అందించాలని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డికి ఇప్పటికే హుకుం జారీ చేశారు. ఆయా శాఖల పరిధిలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన, ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు అందిన సహించేది లేదని, ఈ క్రమంలోనే మండలంలో ఉన్న ప్రభుత్వ పలు శాఖల అధికారులు సహకారం అందించాలని కోరారు. మొదటినుండి ప్రజాసేవకు అంకితమైన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఎన్నికలకు రాకముందు నుంచే నియోజకవర్గంలోని ఎన్నో కుటుంబాలకు ఏదో ఒక సహాయ సహకారం అందించి ప్రజా క్షేత్రంలో, నియోజకవర్గ ప్రజల కుటుంబాలలో ఆయన ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. ఆయన విజయం వెనుక ప్రజలకు అందించిన సహకారం, ప్రజలకు చేసిన సేవ, ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు శ్రీరామరక్షగా నిలిచి ఆయనకు ఎమ్మెల్యే పీఠాన్ని అందించింది. ఎన్నికలకు మునుపే జారే ఆదినారాయణ అంటే ప్రజా సేవకుడు అని, ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా సమయానికి ఆయన సహకారం అందిస్తారని ప్రజలలోకి బలంగా వెళ్ళింది ఏ ఇంట వెళ్ళినా జారే ఆదినారాయణనే గెలిపిస్తామని ఇప్పటివరకు ఎంతోమందిని గెలిపించాము. ఈసారికి జారే ఆదినారాయణకు అవకాశం ఇస్తామని ప్రజలే బహుబాటంగా పలు సందర్భాలలో ప్రజలు చర్చించుకున్నారు. ఈ దిశలోనే ఎన్నికల ప్రచారాల సమయంలో మండలంలోని శుభకార్యాలు జరిగిన కుటుంబాలలో బంధువులందరూ ఒకచోటకు చేరి ఎన్నికల ఊసు వచ్చిన సమయంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణను ఓట్లు వేసి గెలిపిద్దామని ఆయా కుటుంబాలలో సభ్యులు ఫిక్స్ అయ్యి సైలెంట్ ప్రచారం ముమ్మరంగా జరిగింది అంతేకాకుండా ఎవరి ఇంటికి వెళ్ళినా చొచ్చుకొని పోయే మనస్తత్వం, వారి కుటుంబ సభ్యుడిలా కలిసిపోయే మహాగుణం ప్రజలలో ఆయన మీద అభిమానం పెంచింది మ...జారే...మన జారే...అనే స్థాయికి ప్రజల అభిమానం ఆకాశాన్ని అంటింది. గిరిజనుల నివాసాలకు వెళ్ళినప్పుడు వారి కోయ భాషలో వారిని పలకరిస్తూ కుటుంబ సభ్యుల యోగక్షేమాలు తెలుసుకొని ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయని తెలిసిన వెంటనే సంబంధిత హాస్పిటల్స్‌కు, వైద్యుల వద్దకు ఆయనే స్వయంగా రోగులను తీసుకువెళ్లి దగ్గరుండి వైద్యం చేయించి ఆయనకు ఉన్న దానిలోనే ఆర్థిక సహాయం కూడా అందించి రాత్రి పగలు అని తేడా లేకుండా తిండి తిప్పలు పక్కనపెట్టి ఆయన ప్రజల కోసం అలుపెరగని సేవలు చేసి నేడు అదే ప్రజాసేవకై జారే ఆదినారాయణ అనే నేను... అని ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ఒక గ్రామంలో ఒక కుటుంబానికి ఆయన సేవలందిస్తే అదే కుటుంబానికి సంబంధించిన సభ్యులు నియోజకవర్గంలో ఏ గ్రామంలో ఉన్న జారే ఆదినారాయణ అంటే మావాడు......ప్రజా సేవకుడు అనే పేరు ప్రఖ్యాతలను సంపాదించుకున్నారు. ప్రజలకు సేవలు అందిస్తున్న నేపథ్యంలో ఎన్నో ఆర్థిక సమస్యలు ఎదురైనా వెనుతిరిగి చూడకుండా సమస్యలను సైతం అధిగమించి ఆయన సతీమణి వరలక్ష్మి సహాయ సహకారాలు తీసుకొని అపజయం లేని అజేయుడిలా ముందుకు సాగారు ఆయన నమ్ముకున్న సిద్ధాంతం ప్రజాసేవ... ఆయన నమ్మిన ధర్మం... ప్రజలను ఆదుకోవడం.... నియోజకవర్గంలోని ప్రతి ఇంటి గడపకు నేనున్నానని భరోసా కల్పిస్తూ ఓట్లను అభ్యర్థించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గెలుపొందిన అనంతరం ప్రజలకు ఇచ్చిన మాటను, నిలబెట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలనే నిబద్ధతతో అడుగులు వేస్తున్నారు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడానికి కాంగ్రెస్ అధిష్టానంతో పోరాడి ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు సీటు కన్ఫర్మ్ చేయించిన నేటి రెవెన్యూ, గృహనిర్మాణ, పౌరసరఫరాల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇచ్చిన అభయానికి కట్టుబడి కడవరకు నమ్మకంతో ఉన్న జారే ఆదినారాయణ నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా సిటు ఇప్పించి జారేని గెలిపించడానికి అన్నీ విధాలా కృషి చేసి ఎమ్మెల్యే జారే ఆదినారాయణను విజయపథంలో నడిపించిన ఘనత మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డికి దక్కుతుంది రాబోవు ఐదేళ్లలో గత ప్రభుత్వం చేయలేని ప్రజా సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రజలకు అందిస్తారని ఆశిద్దాం.

# సింగరేణికి రావాల్సిన బకాయిలను వసూలు చేస్తాం

**– ఎబికెఎంఎస్ కార్యదర్శి మాధవనాయక్**





**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** సింగరేణికి రావల్సిన వేలకోట్ల బకాయిలను 27000 కోట్ల వసూలు చేసి సింగరేణిని రక్షిస్తామని ఎబికెఎంఎస్ కార్యదర్శి, జెబిసిసిఐ, సిపిఆర్‌ఎంఎస్–ఎన్‌ఈ సభ్యులు పి.మాధవనాయక్ అన్నారు. గురువారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ –బిఎంఎస్ ఆధ్వర్యంలో ఏరియా వర్క్ షాప్ కొత్తగూడెం ఏరియాలో ద్వార సమావేశం సుంకర రాంచందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవనాయక్ మాట్లాడుతూ ప్రాణాలను పణంగా పెట్టి ప్రకృతి నియమాలకు విరుద్ధంగా పనిచేసి ఉత్పత్తి చేసిన బొగ్గును రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి తమ విద్యుత్ కేంద్రాలలకు తరలించి "వేల కోట్ల బకాయిలను చెల్లించకుండా సింగరేణిపై ఆర్థిక భారాన్ని మోపుతుందన్నారు. ఇది చాలదన్నట్లు ఆదిలాబాద్ జిల్లాలో వున్న సింగరేణి జైపూర్ పవర్ పోజెక్టు ద్వారా (ఎస్‌టిపిపి) ఉత్పత్తి అవుతు్న విద్యుత్ని కూడా రాష్ట్రప్రభుత్వా పవర్ గ్రిడ్‌కు తరలించుతుందని, గత అనేక సంవత్సరాలుగా పేరుకుపోయిన కోట్లాది రూపాయల బకాయిలను పెండింగ్లో పెట్టి సింగరేణి కార్మికులను సింగరేణి సంస్థను "దివాలా" దిశగా నడిపిస్తోందని ఆరోపించారు. రూ.21 వేల కోట్ల విద్యుత్ బకాయిలు, 6 వేల కోట్ల బొగ్గు బకాయులు కలిపి సింగరేణికి చెల్లించాల్సిన 27 వేలకోట్ల ధనాన్ని కొత్త ప్రభుత్వం చెల్లించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బి.ఏం.ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. అనేక సంవత్సరాలుగా అసలు లేదు దానిపై వడ్డీ కూడా లెక్క కట్టకుండా సింగరేణి కార్మికులను పట్టపగలే దోపిడీ చేస్తున్నారని, నెలకు 2 వేల కోట్ల వడ్డీని సంస్థ కోల్పోతుందన్నారు. బకాయి చెల్లిస్తే 50 కొత్త బావులు తెరిచి లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చాని, అయితే ఈ విషయాలను కార్మికులకు తెలియకుండా మసిపూసి మారేడుగా కాయ మారుస్తూ తమ పబ్బం గడుపు కుంటూ సింగరేణిని "సిక్ పరిశ్రమ" దిశగా నెడుతున్న యాజమాన్య పెద్దలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి టిఎస్.పవన్‌కుమార్; యూనియన్ పెద్దలు టి.నరేంద్రబాబు, ఏరియా ఉపాధ్యక్షులు మొగిలిపాక రవి, ఏరియా వర్క్ షాప్ కాసర్ల మోహన్, అల్లి ప్రకాష్, విఎన్.మూర్తి, రాజమౌళి, ఉదయ్‌కుమార్, గంధం సతీష్, సిహెచ్.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# కూర్మావతారంలో భద్రాద్రి రామయ్య



భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – పావన గోదావరినది తీరాన వెలసి భక్తులు పాలిట కోరిన కోర్కెలు తీర్చి కొంగు బంగారంగా పిలిచిన భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయంలో అధ్యయనోత్సవాలు కొనసాగుతున్నాయి. డిసెంబర్ 13 ప్రారంభమైన అధ్యయనోత్సవాలు నిర్విఘ్నంగా నిరాటంకంగా అత్యంత వైభవంగా కొనసాగుతున్న వేళ అధ్యయనోత్సవాలను



పురస్కరించుకొని నేడు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారు కూర్మావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధాన ఆలయంలోని బేడా మండపంలో స్వామివారిని కూర్మావతారంలో అలంకరి%శీ%పజేసి స్వాములు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, భక్తులకు స్వామివారిని దర్శించుకునే దర్శన భాగ్యాన్ని భక్తులకు కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితుల కృష్ణమాచార్యులు మాట్లాడుతూ, నేటి కూర్మావతార విశిష్టతను వివరించారు.

**– కూర్మావతారం**

అమృతం కోసం క్షీరసాగరాన్ని చిలుకుతున్న సమయంలో ఏ ఆధారం లేక మంధరగిరి మునిగిపోగా.. దేవతలు, రాక్షసుల ప్రార్ధన మేరకు శ్రీమన్నారాయణుడు కూర్మావతారాన్ని ధరించి మునిగిపోయిన మందర పర్వతాన్ని తన వీపున నిలుపుకొని పైకెత్తి సహాయపడ్డారు. ఈ అవతారాన్ని పూజిస్తే శని గ్రహ దోషాలు తొలగిపోతాయని పండితులు చెపుతున్నారు.

# మాజీ ప్రజానాట్యమండలి కళాకారుడు గడ్డం అశోక్‌ను సత్కరించిన సిపిఎం..



భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – మాజీ ప్రజానాట్యమండలి కళాకారులు గడ్డం అశోక్‌ని కళారంగంలో అందించిన విశిష్ట సేవలకుగాను ఎన్.ఎస్.ఎస్. 24 టివి వేల గొంతుకులవేదిక "కాకతీయ మహానంది పురస్కారం అవార్డు"ను అందించిన సందర్భంగా సిపిఎం పార్టీ అశోక్‌ను అభినందిస్తూ సత్కరించింది. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు జి.ఎస్.శంకర్రావు, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ ప్రజానాట్యమండలిలో పనిచేస్తూ అశోక్ ప్రజా కళాకారుడిగా మంచి గుర్తింపు పొందారన్నారు. ప్రజా కళాకారుడు అశోక్ మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ అభినందన సత్కార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, ప్రజానాట్యమండలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు ఐ.వెంకటేశ్వరరావు (ఐ.వి), ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యురాలు గౌతమి, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటరెడ్డి, వై.వెంకటరామారావు, సభ్యులు విజయ్ కుమార్, లక్ష్మణస్వామి, తదితరులు పాల్గొన్నారు.